www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 27 ఆగస్టు 2023

5

కాకినాడ

29న తెలుగు భాషా దినోత్సవం

ప్రజాశక్తి-కాకినాడ

ఆగస్టు 29న గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా అప్పారి వెంకటస్వామి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహిస్తున్నట్టు కన్వీనర్ కె.సత్తిరాజు తెలిపారు. ఈ సందర్భంగా కచేరిపేటలో ఆగస్టు 27న మధ్యాహ్నం 3:30 గంటలకు సదస్సు నిర్వహింస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్, కాకినాడ నగరంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించామన్నారుఎ. పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సదస్సు అనంతరం జ్ఞాపికలు అందజేస్తామన్నారు. ఈ సదస్సులో భాషా ఉపాధ్యాయులు కాకరపర్తి దుర్గాప్రసాద్ వ్యవహారిక భాషలో గిడుగు కృషి ఆవశ్యకత అనే అంశాలపై మాట్లాడతారని తెలిపారు.

బోధనలో బెస్ట్.. శాలరీకి గెస్ట్..

- అతిథి అధ్యాపకుల అగచాట్లు
- రెండేళ్లుగా వేతనాలు పెండింగ్
- సమస్యలు పట్టని సర్కారు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

'ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 9 ఏళ్లుగా పని చేస్తున్నాం. రూ.10 వేలు మించి వేతనం రావడం లేదు. విపరీతంగా నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోతున్నాయి. వచ్చే జీతం ఇంటి అద్దె, కరెంటు బిల్లులకు కూడా సరిపోవడం లేదు. ఇచ్చే అరకొర వేతనాలు రెండేళ్లుగా పెండింగ్‌లోనే ఉన్నాయి' పలువురు అతిథి అధ్యాపకులు ఆవేదన ఇది.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 100 మంది, డిగ్రీ కాలేజీల్లో 230 మంది, ఎపి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల్లో 170 మంది అతిథి అధ్యాపకులు (గెస్ట్ లెక్చరర్లు) పని చేస్తున్నారు. కళాశాలల్లో అధ్యాపకుల కొరత కారణంగా 2014లో ప్రభుత్వం వీరిని నియమించింది. జూనియర్ కళాశాలల వారికి గంటకు రూ.150, డిగ్రీ వాళ్లకు రూ.200, గురుకుల పాఠశాలల్లో టిజిటిలకు రూ.141, పిజిటిలకు గంటకు రూ.161 వంతున రోజుకు ఎన్ని గంటలు బోధిస్తే అన్ని గంటల వంతున లెక్కించి గౌరవ వేతనంగా ప్రభుత్వం చెల్లిస్తోంది. ఒక్కొక్కరూ నెలకు సగటున 120 నుంచి 130 గంటలు బోధిస్తున్నారు. నెల వేతనానికి పరిమితి విధించడంతో ఎన్ని ఎక్కువ గంటలు పని చేసినా పరిమిత వేతనం చెల్లించేలా నిబంధనలు విధించారు. అయితే 6 నెలల క్రితం ప్రభుత్వం డిగ్రీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పని చేస్తున్న వారికి వేతనాలు పెంచి అమలు చేస్తుండగా కొంత ఊరటనిచ్చింది. జూనియర్ కాలేజీల్లో పని చేస్తున్న తమను ప్రభుత్వం విస్మరించడం దారుణమని అధ్యాపకులు గగ్గోలు పెడుతున్నారు.

అమరావతిలో ధర్నా చేస్తున్న ఉద్యోగులు (ఫైల్)

పెరుగుతున్న ధరలతో ఇబ్బందులు

జీవనోపాధి కోసం కొందరు, వృత్తిపై మమకారంతో మరి కొందరు, ఉపాధ్యాయ ఉద్యోగం రాక బోధనపై ఇష్టాన్ని వదులుకోలేక ఇంకొందరు ఇలా అనేక మంది విద్యావంతులు అధ్యాపక వృత్తిలో కొనసాగుతున్నారు. ప్రభుత్వం జూనియర్ కళాశాల్లో గెస్ట్ అధ్యాపకుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తోంది. ప్రస్తుతం అన్ని రకాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. మార్కెట్లో నిత్యవసరాలు సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయి. గ్యాస్, పెట్రోలు, విద్యుత్ ఛార్జీలు, ఆర్‌టిసి బస్సు ఛార్జీలు తదితర భారాలు అందరిపైనా పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఇస్తున్న వేతనానికి, పెరిగిన ధరలతో ఏమాత్రం సంబంధం లేకుండా ఉంది. ఇస్తున్న అది కొద్ది వేతనంతో కుటుంబ జీవనం కష్టంగా మారడంతో అధ్యాపకులు అనేక అవస్థలు పడుతున్నారు. నిర్దిష్ట వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నేపథ్యంలో రెండు రోజుల క్రితం వీరంతా ప్రభుత్వ సలహాదారు సజ్జల ఇంటి వద్ద ఆందోళనకు దిగారు.

అప్పులు చేసి కుటుంబ పోషణ

ప్రభుత్వం ఆయా జూనియర్ కళాశాలలకు బడ్జెట్ విడుదల చేయకపోవడంతో గత రెండేళ్లుగా ఇస్తున్న అరకొర వేతనాలు పెండింగ్‌లోనే ఉన్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో పనిచేస్తున్న వారంతా అప్పులు చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్నారు. రెగ్యులర్ లెక్చరర్లతో సమానంగా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తున్నా తమను చిన్నచూపు చూడటం సరికాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంటకు రూ.365 ఇచ్చి నెలకు కనీస వేతనంగా రూ.28 వేలు తగ్గకుండా వచ్చేలా చూడాలని వేడుకుంటున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, గంటలు ప్రకారం కాకుండా నిర్దిష్ట వేతనాలు అందివ్వాలని, తమను కూడా కాంట్రాక్ట్ అధ్యాపకులుగా మార్పు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు.

వేతనాలు పెంచి సకాలంలో ఇవ్వాలి

రెగ్యులర్, కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమానంగా పని చేస్తున్నాం. అయినా ప్రభుత్వం మాకు గంటల ప్రకారం వేతనాలు చెల్లిస్తూ వస్తోంది. పెరుగుతున్న ధరల ప్రకారం వేతనాలు సరిపోవడం లేదు. కుటుంబపోషణ చాలా కష్టంగా మారింది. మా భవిష్యత్తు జగనన్నే అంటూ నమ్మాము. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిర్ధిష్ట వేతనాలను అందించి సకాలంలో వేతనాలు ఇవ్వాలి.

- పి.రవిబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు, జూనియర్ కాలేజీ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్.

వేతనాల్లేక అప్పులు చేస్తున్నాము

టిడిపి ప్రభుత్వం మా సమస్యలను పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి జగన్ పాదయాత్రలో సమస్యలపై విన్నవించగా సానుకూలంగా స్పందించారు. కానీ నేటికీ మా సమస్యలు పరిస్కారం కాలేదు. ఇచ్చే వేతనాలు సరిపోక అప్పులు చేసి కుటుంబాలను పోషించుకునే దుస్థితిలో ఉన్నాం. మా పరిస్థితి అర్థం చేసుకుని వేతనాలు పెంచాలి.

- వి.వి.రమణ, అతిథి అధ్యాపకుడు, తూర్పు గోదావరి జిల్లా.

ఓటరు క్లెయిముల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కాకినాడ

ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024లో భాగంగా 2023, అక్టోబర్ 17న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించనున్న నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో ఇఇఆర్ఒ, ఇఆర్ఒలతో నిర్వహించిన సమావేశంలో ఎస్ఎస్ఆర్-2024, ఓటర్ల జాబితా ఇంటింటి సర్వేలపై చర్చించారు. ఎస్ఎస్ఆర్-2024కు సంబంధించి సవరణ పూర్వ, సవరణ ప్రక్రియలన్నీ సజావుగా జరిగేలా చూడాలన్నారు. కాకినాడ జిల్లాలోని 1,634 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 16,03,574 ఓటర్లకు సంబంధించి జులై 21న బిఎల్‌వోలతో ప్రారంభమైన ఓటర్ల జాబితా ఇంటింటి తనిఖీ ప్రక్రియ దాదాపు పూర్తయిన నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న ఫారం 6, ఫారం 7, ఫారం 8లను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గనిర్దేశాలకు అనుగుణంగా, అప్రమత్తతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. సర్వేలో గుర్తించిన అన్‌ట్రేస్‌డ్, సిమిలారిటీ ఓట్ల విషయంలో వెంటనే నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్‌డిఒలు ఎన్‌విపి. సత్యనారాయణ, జె.సీతారామారావు, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, బిసి కార్పొరేషన్ ఈడీ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, కుడా విసి కె.సుబ్బారావు, కాకినాడ సెజ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ హాజరయ్యారు.

సమీక్ష సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆదిత్య సిబ్బంది

ఆదిత్యలో 'వేద-2కె23' పోస్టర్ విడుదల

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో ఆదిత్య గ్రూప్ ఆదిత్య 'వేద 2కె23' జాతీయ టెక్ ఫెస్ట్ పోస్టర్‌ను శనివారం విడుదల చేసినట్లు ఇంజినీరింగ్ క్యాంపస్ డైరెక్టర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీర్స్ డే (మోక్షగుండం విశ్వేశరయ్య జయంతిని) పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఆదిత్యలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ 'వేద-2కె23' ద్వారా భావి ఇంజనీర్స్ సృజనను వెలికి తీసేందుకు తద్వారా విద్యార్థుల నూతన ఆవిష్కరణలు విజ్ఞాన ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా ఉంటుందని తెలిపారు. సెప్టెంబర్ 15 ఇంజనీర్స్ డేరోజు ఫెస్ట్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. వివిధ బ్రాంచ్‌లలో పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, ప్రాజెక్ట్ ప్రజెంటేషన్ వంటి కాంపిటషన్‌లతో పాటు క్విజ్ పోటీలు నిర్వహిస్తామని, ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి నగదు, జ్ఞాపిక ప్రశంసాపత్రాలు ఇస్తామన్నారు. రిజిస్ట్రేషన్ కోసం https://aec.edu.in//veda2023 సైట్‌లో చూడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డాక్టర్ డోలా సంజయ్, ప్రొఫెసర్ ఎం.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ డిఇ, ఎఇలపై కలెక్టర్ చర్యలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మున్సిపాలిటీ జి.రాగంపేట రోడ్డులో ఇటిసి జగనన్న లే అవుట్‌లో విధులు నిర్వహిస్తున్న హౌసింగ్ డిఇ, ఎఇలను విధుల నుంచి వెనక్కి పంపిస్తూ కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. జగనన్న లే అవుట్‌లో పేదలకు ఇళ్ల నిర్మాణం విషయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన ఉన్న నేపథ్యంలో పనులు వేగవంతం చెయ్యాలని కలెక్టర్ తరచూ వచ్చి ఆదేశిస్తున్నారు. గృహ నిర్మాణాలు పూర్తి చేసే విషయంలో అలసత్వం వహిస్తూ పనులు త్వరితగతిన ముందుకు తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారనే కారణంతో హౌసింగ్ డిఇ, ఎఇలను హౌసింగ్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. జగనన్న లే అవుట్ పనుల నిర్వహణ బాధ్యతలు జగ్గంపేట డిఇకి అప్పగించినట్లు తెలిసింది.

సమస్యలపై భవన కార్మికుల బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-గండేపల్లి

తమ సమస్యలు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మికులు శనివారం సిఐటియు ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగలి ఈశ్వరరావు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెండింగ్ క్లెయిములు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 14న రాష్ట్రంలో మంత్రుల వద్దకు అన్ని మండలాల్లో కార్మికులతో బైకు యాత్రలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మండలంలో తాళ్లూరు నుంచి మురారి వరకు యాత్ర చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.శ్రీను, ఎ.సత్తిబాబు, ఎ.రాంబాబు, కె.సూర్యనారాయణ, పి.రాజు, వి.శ్రీను, ఎం.శ్రీను, వై.శ్రీనివాస్ రెడ్డి, ఎన్.మహేష్, ఎం.ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

సర్పంచ్ సత్యవేణి ఆమె భర్త సూరిబాబును సత్కరిస్తున్న టిడిపి నాయకులు

సర్పంచ్‌గా సత్యవేణి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి -తాళ్లరేవు

జార్జిపేట పంచాయతీ సర్పంచ్‌గా గుత్తుల సత్యవేణి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సత్య వేణి ప్రమాణ స్వీకారం చేశారు. 8వ వార్డు సభ్యురాలుగా ఉన్న సత్యవేణి ఆ పదవికి రాజీనామా చేసి సర్పంచ్‌గా అత్యధిక మెజార్టీతో ఎన్నికయ్యారు. వార్డు సభ్యులు చింతా భాగ్యలక్ష్మి, కెవివి.సుబ్రహ్మణ్యం, గాలి దేవర సీతాదేవి, శీలి రాజు, రాయుడు సత్యనారాయణ, ఎంపిటిసి మందపల్లి నాగమ్మ ఆమెకు అభినందనలు తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు సర్పంచ్ సత్యవేణి, ఆమె భర్త సూరిబాబును పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కడలి శ్రీనివాస్, పెంకే ఏడుకొండలు, పెదపాటి కామేశ్వరరావు, పొన్నమండ రామలక్ష్మి, టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, మోపూరి వెంకటేశ్వరరావు, వాడ్రేవు వీరబాబు, బోయిడి వేణుగోపాల్, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, మందపల్లి రాంబాబు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



బడి ఈడు పిల్లలు పాఠశాలల్లో ఉండాలి

ప్రజాశక్తి-కాకినాడ

బడిఈడు పిల్లలు అందరూ తప్పనిసరిగా పాఠశాలల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో విద్యా శాఖకు సంబంధించి గ్రాస్‌ఎన్‌రోల్‌మెంట్, వాలంటీర్ల ఎడ్యుకేషన్ సర్వే, నాడు-నేడు కింద చేపట్టిన పనులపై జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా విద్యా శాఖ, ఇంటర్‌మీడియట్, నైపుణ్య శిక్షణ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో చేపట్టిన విద్యార్థుల సర్వే పురోగతి, నైపుణ్య శిక్షణ తరగతుల వివరాలు ఇతర అంశాలపై ఎంపిడిఒ, ఎంఇఒలతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడి బయట ఉన్న బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేరే విధంగా అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఏ ఒక్క విద్యార్థి ఇంటికి పరిమితం కాకుండా తప్పనిసరిగా పాఠశాల, నైపుణ్య శిక్షణ కేంద్రాల్లో ప్రవేశాలు కల్పించాలన్నారు. పదో తరగతి తప్పిన విద్యార్థులకు తిరిగి అదే తరగతి అభ్యసించేలా చూడాలన్నారు. ఇంటర్ తప్పిన విద్యార్థులను ఓపెన్ స్కూల్, నైపుణ్య శిక్షణ కేంద్రాల ద్వారా అందిస్తున్న కోర్సుల్లో ప్రవేశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. డిఇఒ జి.నాగమణి, ఆర్ఐఒ ఎన్ఎస్‌విఎల్.నరసింహ, వికాస పీడీ కె.లచ్చారావు, ఐటిఐ ప్రిన్సిపల్ ఎంవిజీ.వర్మ పాల్గొన్నారు.

శృంగా వల్లభ స్వామికి రూ.2.57 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలోని శ్రీశృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం వివిధ టిక్కెట్ల ద్వారా రూ.1,78,870, అన్నదానం విరాళాల ద్వారా రూ.68,397, కేశఖండన ద్వారా రూ.9,750 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ధర్మకర్తలు, ఎంపిటిసి కుంచే బుచ్చిరాజు, అర్చకులు పెద్దింటి నారాయణచార్యులు, పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, రమేష్, సత్యనారాయణ, స్వచ్ఛంద సేవకులు అంజనీకుమార్, మార్కండేయులు యాత్రికులకు సేవలందించారు.

29న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 29న ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అజెండాలోని 13 అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. అనంతరం 12 గంటలకు జరిగే కాంట్రాక్ట్ కమిటీ సమావేశంలో 16 అంశాలపై చర్చ జరుగుతుందన్నారు.

గోపు ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరంలో గోపు ట్రస్ట్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్రప్రసాద్ ప్రశంసించారు. శనివారం ఆయన ఏలేశ్వరంలో మహిళలకు గోపు ట్రస్ట్ సమకూర్చిన చీరలను, మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకుడు గోపు వెంకట్రావు, వైసిపి నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, వైస్ చైర్ పర్సన్స్ శిడగం త్రివేణి, మసరపు బుజ్జి, గోపు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

వైసిపి ప్రధాన కార్యదర్శిగా బాబూరావు

ప్రజాశక్తి-గండేపల్లి

బాబూరావు

రామేశ్వరంపేటకు చెందిన వైసిపి సీనియర్ నేత పోసిన బాబూరావు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడంపై పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు సహాయ సహకారాలతో తనకు ఈ పదవి దక్కడం చాలా ఆనందంగా ఉందని బాబూరావు అన్నారు. ఎంపిపి చలగళ్ల దొరబాబు, జెడ్‌పిటిసి సభ్యుడు పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, వైస్ ఎంపిపి కుంచే రాజా ఆయనకు అభినందనలు తెలిపారు.

వైసిపిలో కార్యకర్తలకు తగిన గుర్తింపు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

కష్టించి పనిచేసిన కార్యకర్తలకు వైసిపిలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. వైసిపి జిల్లా కార్యదర్శిగా నియమితులైన అలమండ చలమయ్యను ఆయన శనివారం పూలమాలలు వేసి అభినందించారు. కార్యకర్తలు ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికి అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. చలమయ్యకు జిల్లా కార్యదర్శి పదవి లభించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

మదర్ థెరెసా జయంతి వేడుకలను శనివారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలను గనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బివివిఎల్.నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు వాలంటీర్లు పాల్గొన్నారు. **గండేపల్లి** ఆదిత్య విద్యా ప్రాంగణంలో మదర్ థెరెసా విగ్రహానికి ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్, డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి నివాళులు అర్పించారు. గ్రంథాలయ విభాగాధిపతి కె.అశోక్ కుమార్, గర్ల్స్ హాస్టల్ చీఫ్ వార్డెన్ సరిత, జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ పాల్గొన్నారు. **కరప** విజయ రాయుడుపాలెంలో పీస్ సేవా సంఘం కన్వీనర్ మండవ దైవ సమాధానం ఆధ్వర్యంలో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, దుప్పట్లు, చీరలు, తువాళ్లు, పంచెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాత అప్పారావు, ఎస్ఐ నౌడు రామకృష్ణ, సర్పంచ్ సీతారామ రాఘవ, వైస్ ఎంపిపి బి.వీర్రాఘవులు, కాదా వెంకటేశ్వరరావు, సవిలే రాజేష్, సాదే వీరరాఘవులు, చిన్నం వెంకటేశ్వరరావు, వజ్రపు కామేశ్వరరావు, పి.వీరబాబు పాల్గొన్నారు. **తాళ్లరేవు** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిహెచ్‌సిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు చోడే శ్రీనివాస్, ప్రతినిధులు బిల్లకుర్తి శ్రీనివాసరెడ్డి, కట్ట ఆదినారాయణ, రాయపరాజు, కట్ట అప్పారావు, చంటిరాజు, నున్న దత్తు, నేరేడుమిల్లి సన్ని రక్తదానం చేసి యువకులను ప్రోత్సహించారు. సిహెచ్‌సి వైద్యులు శిరీష, అరవింద్, లైన్స్ జిల్లా గవర్నర్ వేలూరి సూర్యనారాయణ, వినోద్, సతీష్, రామరాజు, కొప్పిశెట్టి బాబి, సాగి సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ ఆదిత్యలో..

నిబద్ధత, నిజాయితీతో పని చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీతో వ్యవహరించాలని కలెక్టర్ కృతికా శుక్లా కొత్తగా నియమితులైన జూనియర్ అసిస్టెంట్ అభ్యర్థులతో అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి ఎపిపిఎస్‌సి ద్వారా రెవెన్యూ శాఖలో కొత్తగా ఎంపికైన వారికి కలెక్టరేట్‌లో శనివారం సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందజేశారు. అభ్యర్థులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కతికా శుక్లా మాట్లాడుతూ రోజువారీ ఉద్యోగ జీవితంలో భాగంగా అధికారులను, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పని చేయాలని ఏవైనా సందేహాలుంటే సీనియర్ల నుంచి సూచనలు తీసుకోవాలన్నారు.

రౌడీ షీటర్ దుప్పలపూడి నుంచి కాపాడాలి

కాకినాడ రూరల్ : గంగనాపల్లిలో తాము కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాలను ఆక్రమించిన రౌడీ షీటర్, భూకబ్జాదారుడు దుప్పలపూడి సత్యనారాయణ, అనుచరుల నుంచి తమను కాపాడాలని స్థల యాజమానులు వేడుకొన్నారు. శనివారం గీసాల శ్రీనివాస్ స్వగృహంలో విలేకరుల సమావేశంలో గుత్తుల రామలింగేశ్వరరావు, అనుసూరి ప్రభాకర రావు, వాసంశెట్టి రాజేశ్వరరావు, స్థలం పూర్వ యజమానులు గంగాబత్తుల గాంధీ కుటుంబికులు మాట్లాడారు.

మద్దింశెట్టి రాజగోపాల్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-కాకినాడ

సిపిఎం నాయకులు మద్దింశెట్టి రాజగోపాల్ 3వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక సుందరయ్య భవన్‌లో రాజగోపాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తొలుత రాజగోపాల్ చిత్ర పటానికి సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, సిపిఎం కాకినాడ రూరల్ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళి లర్పించారు. అనంతరం సిపిఎం నాయకులు కె.వీరబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ రాజగోపాల్ చివరి వరకు పార్టీకి అంకిత భావంతో పని చేశారని తెలిపారు. సిపిఎం నాయకులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, సిహెచ్.రమణి, టి.రాజా, సిహెచ్.అజయ్ కుమార్, పి.వీరబాబు, మలకా రమణ, ఎం.జి.సూరిబాబు, జి.దినేష్ పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు

28న వికాస ఆధ్వర్యాన జాబ్ మేళా

కాకినాడ : వికాస కార్యాలయంలో ఈ నెల 28న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కెఎల్.రావు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో హైకాన్ డిజైన్స్, అపర్ణ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్, డెక్కన్ కెమికల్స్, ఇసుజు మోటార్స్, డిక్సాన్, హ్యుండాయ్ మోబీస్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. డిడియుజికెవై స్కిల్ డెవలప్‌మెంట్ ట్రెనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ట్రెనింగ్ ఇచ్చి ఉద్యోగం కల్పిస్తారని తెలిపారు. పై ఉద్యోగాలకు ఎస్-ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమో, డిగ్రీ, బి.టెక్, డిప్లొమో ఆర్కిటెక్చర్, బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఉత్తీర్ణులైన 25 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 28వ తేదీ సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలోని వికాస కార్యాలయం వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్స్ జెరాక్స్‌తో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 7799376333 నెంబరులో, www.vikasajobs.comలోసంప్రదించాలన్నారు.

దంటు కళాక్షేత్రంలో నేడు నాటికలు

కాకినాడ కార్పొరేషన్ : నవరస నాటక పరిషత్ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి దంటు కళాక్షేత్రంలో నాటికలు, సాంస్కతిక ప్రదర్శనలు నిర్వహిస్తామని అధ్యక్షుడు గరికపర్తి నమశ్శివాయ తెలిపారు. ఉదయం 'నాట్యభారతి' విద్యార్థుల కూచిపూడి నృత్యప్రదర్శనలు, బుర్రకథ, 'గమ్యస్థానాలవైపు, ఎడారిలో వానచినుకు నాటికలు ప్రదర్శిస్తామని జానకిరామ చౌదరి తెలిపారు.

నవోదయ దరఖాస్తుల గడువు పెంపు

పెద్దాపురం : స్థానిక నవోదయ విద్యాలయలో 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ కె.రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రభుత్వ అనుమతి పొందిన పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవడానికి అర్హులన్నారు. ప్రవేశ పరీక్ష 20-1-2024న నిర్వహిస్తామన్నారు.

నేరాలు ఘోరాలు

ఉద్యోగం ఇప్పిస్తామని మోసం

ప్రజాశక్తి-కొత్తపేట

ఉద్యోగం ఇప్పిస్తామంటూ మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు కొత్తపేట ఎస్ఐ వి.మణికుమార్ తెలిపారు. అవిడి గ్రామానికి చెందిన రాంపల్లి సుధీర్ రామచంద్రపురం కిట్స్ కాలేజ్‌లో బిటెక్ చేశారు. చదువుకునే సమయంలో అదే కాలేజీలో ఇంగ్లీష్ అధ్యాపకుడు రెడ్డి లక్ష్మీనారాయణతో పరిచయం ఏర్పడింది. విశాఖపట్నం షిప్‌యార్డ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రాజమహేంద్రవరానికి చెందిన రంపచర్ల కిశోర్‌కు పరిచయం చేసాడు. పలు దఫాలుగా కిషోర్‌కు రూ.2.90 లక్షలు ఇచ్చాడు. ఉద్యోగం కోసం అడుగుతుంటే కాలయాపన చేస్తుండడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

పేకాడుతున్న ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి-కొత్తపేట

పేకాడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ వి.మణికుమార్ తెలిపారు. వానపల్లి శివారు కోతులతోటలో పేకాట శిబిరంపై ఎస్.ఐ తన సిబ్బందితో దాడి చేశారు. ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1650 స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్టు ఎస్.ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

ప్రజాశక్తి - తాళ్లరేవు

తూర్పుపేట వద్ద జగ్జీవన్‌రామ్ నగర్ ప్రాంతంలో జాతీయ రహదారి శుక్రవారం రాత్రి రెండు బైకులు ఢీకొని ఒక యువకుడు మరణించగా మరో ముగ్గురిగా గాయాలయ్యాయి. జార్జిపేటకు చెందిన షేక్ అబ్ ఖాదర్ (20) మరణించగా అతని సోదరుడు షేక్ బషీర్‌కు గాయాలయ్యాయి. మరో బైకుపైఉన్న యానాంకు చెందిన కర్రి రాజు, కోరంగి పంచాయతీ సీతారాంపురానికి చెందిన గుబ్బల కాళీ ప్రసాద్‌కు గాయాలయ్యాయి.

జెడ్‌పి పాఠశాలలో కంప్యూటర్ గది దగ్ధం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కాలేరు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కంప్యూటర్ గది దగ్ధమయ్యింది. శుక్రవారం రాత్రి విసిఆర్ గది నుంచి శబ్దం రావడంతో నైట్ వాచ్‌మ్యాన్ బక్కి శ్రీనివాస్ సర్పంచ్ కావేరి శేఖర్ బాబుకు, పాఠశాల హెచ్‌ఎం ముత్యాల రాజుకు సమాచారం అందించాడు. దీనిపై స్థానికంగా ఉంటున్న ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చి తలుపులు తెరిచేందుకు ప్రయత్నించారు. షార్ట్ సర్క్యూట్‌తో ఎసి నుంచి పొగలు రావడంతో సర్పంచ్ భర్త శేఖర్ బాబు మండపేట ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేశారు. ఫైర్ సిబ్బంది, స్థానికులతో కలిసి మంటలను అదుపు చేశారు.



నెహ్రూను పరామర్శిస్తున్న నాయకులు

జ్యోతుల నెహ్రూకు పలువురి పరామర్శ

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ సోదరి ఇటీవల మరణించడంతో ఇర్రిపాకలో జ్యోతుల నెహ్రూను శనివారం పలువురు పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం, కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పల్లంరాజు నెహ్రూను పరామర్శించారు. వారి వెంట మరోతి శివ గణేష్, మల్లిపూడి రాంబాబు, శ్రీవత్సవాయి బాబు, మట్టా ప్రసాద్, నక్కా సత్యనారాయణ, నకిరెడ్డి విష్ణు చక్రరావు, తూము చినబాబు, గణేషుల లక్ష్మణరావు ఉన్నారు.

మహిళా సమానత్వానికి కోర్టుల కృషి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు ఎదగడానికి న్యాయస్థానాలు చట్టరీత్యా రక్షణ కల్పించడానికి విశేష కృషి చేస్తున్నాయని జెఎన్టియు ప్రొఫెసర్ డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా సమానత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 1972 నుంచి ఆగస్టు 26న అంతర్జాతీయ మహిళా సమానత్వ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. మహిళలకు విలువ, గుర్తింపు లేని చోట స్వేచ్ఛ, స్వాతంత్రం వంటివి ఉండవన్నారు. నేడు ప్రపంచంలో అనేక దేశాల్లో స్త్రీలు పురుషులతో సమానమైన హక్కుల కోసం పోరాడుతున్నారన్నారు. కానీ మన దేశంలో మహిళలు పురుషులతో సమానంగా ఆకాశమే హద్దుగా ఎదుగుతున్నారన్నారు. అడబాల రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ అవార్డు అభినందనీయం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కాకినాడ నగరపాలక సంస్థకు ఇండియన్ స్మార్ట్ సిటీ అవార్డు -2022 ద్వితీయ పురస్కారం లభించడం పట్ల బోట్ క్లబ్ వాకర్స్ సంఘ అధ్యక్షుడు అడబాల రత్న ప్రసాద్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇంటిలో వచ్చే వేస్ట్‌ను తడి, పొడి చెత్తగా విభజించడం, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలను చైతన్యవంతం చేయడంతో బాటు చెత్తను రీసైకిల్ చేయడం వంటి విషయాల్లో ముందుండే స్మార్ట్ సిటీ నగరాలకు 'స్వచ్ఛ సర్వేక్షన్ అభియాన్' లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఉత్తమ పరిశుభ్రత నగరాలకు పురస్కారాలను అందజేస్తోందన్నారు. వీటిలో కాకినాడకు పరిశుభ్ర నగరంగా ద్వితీయ పురస్కారం లభించడం గర్వకారణం అన్నారు.

'వివిఎస్'లో నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

వివిఎస్ విద్యాసంస్థల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు విద్యాసంస్థల అధినేత అనిశెట్టి కృష్ణారెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల నుండి ఉచిత వైద్య శిబిరాన్ని ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఫ్యామిలీ ఫిజిషియన్, క్యాన్సర్, మూత్రం, గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ ఐవి.రావు, ప్రణబ్, హర్షవర్ధన్, చంద్రమౌళి పాల్గొని రోగులకు వైద్య సేవలందిస్తారని తెలిపారు.

సమస్యలతో జనం సతమతం

గోదారి గలగలలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్రతో వెలుగులోకి సమస్యలు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్రతో విద్యా సంస్థలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా టిడిపి, జనసేన వంటి పార్టీలు పాదయాత్ర చేస్తున్న విషయం విదితమే. గతంలో వైసిపి అధినేత కూడా పర్యటనలు చేశారు. ఇటువంటి యాత్రకు భిన్నంగా సమస్యల పరిష్కారమే ఎజెండాగా విద్యార్థి సంఘం చేపట్టిన యాత్రకు విశేష మద్దతు లభించింది. ఈ నెల 21వ తేదీన రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించగా 24వ తేదీన కందుకూరి రాజ్యలక్ష్మి వుమెన్స్ కాలేజీలో ముగిసింది. యాత్రలో భాగంగా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు విద్యా రంగంలో అమలు చేస్తున్న విధానాల ఫలితంగా ఎదురౌతున్న ఇబ్బందులను విద్యా ర్థి సంఘం నేతలు వివరించారు. ప్రారంభ, ముగింపు సభల్లో పిడిఎఫ్ఐ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, ఎంఎల్‌సి షేక్ సాబ్జి పాల్గొని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి సంఘం నేతలు సంగ్రామ యాత్రలో భాగంగా 40 విద్యాసంస్థలను పర్యటించి సమస్యలను గుర్తించారు. పలు డిమాండ్‌లను ప్రభుత్వం దృష్టికి ఎస్ఎఫ్ఐ తీసుకువెళ్లారు. సుమారు 22 డిమాండ్‌లతో యాత్ర ముందుకు సాగింది.

కాలుష్య కారక పరిశ్రమలపై అభ్యంతరం

కోరమండల్ పరిశ్రమ విస్తరణపై ప్రజలు అభ్యంతరం చేశారు. ఇప్పటి వరకూ 20.50 లక్షల టన్నుల ఎరువులను ఉత్పత్తి చేస్తున్న ఈ పరిశ్రమ 30 లక్షల టన్నుల ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికలు తయారు చేసింది. ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రజల్లోని సందేహాలను నివృత్తి చేయలేదు. దీంతో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు సైతం అభ్యంతరం వ్యక్తం చేశాయి. కాలుష్య కారక పరిశ్రమల వల్ల ఇప్పటికే కాకినాడ ప్రాంతంలో ఎదురౌతున్న ఇబ్బందులు విదితమే. ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో ప్రజలకు జవాబివ్వాల్సిన యాజమాన్యం ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. దీంతో 39మంది నేరుగా, 50 మంది లిఖిత పూర్వకగా తమ అభిప్రాయాలను వెల్లడించారు.

జిల్లాలో పోలీసుల పనితీరు సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. గతంలో గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డిలో జరిగిన సంఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం విదితమే. తాజాగా కడియం పోలీసుల తీరు మరో సారి రచ్చకెక్కింది. ఈ ఘటనలో దళిత, ప్రజా సంఘాల ఆందోళనతో ప్రభుత్వ యంత్రాంగం దిగొచ్చి సదరు ఎస్ఐపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయటంతో వివాదం సద్దుమణిగింది. ఈ ఘటనలో బాధితుడైన వడ్డి వెంకట ప్రసాద్ నిర్బంధ హింస కారణంగా తీవ్ర అనారోగ్యానికి గురై ఎట్టకేలకు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ప్రాణాలతో బయటపడి ఏడు రోజులైనా ఇప్పటికీ నిలబడలేని పరిస్థితిలో ఉన్నాడు. ఒక మిస్సింగ్ కేసులో తనను విచారించే క్రమంలో పోలీసులు వ్యవహరించిన తీరు విస్మయానికి గురిచేసింది. తాగునీరు అడిగితే మూత్రం తాగమన్నారని వాపోయాడు. క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ ప్రకారం అనుమానితుని లేదా సాక్షిని గాని కేసు సంబంధించిన అంశాల గురించి తనకు తెలిసిన విషయాన్ని పోలీసుల ముందు తెలియపర్చడానికి అతనికి నోటీసు అందజేసి తేదీ సమయం తెలియజేయాల్సి ఉంటుంది. అలా కాక అదుపులోకి తీసుకునే అధికారం, హక్కు పోలీసులకు లేదు. ఒక వేళ అతనిని అదుపులోకి తీసుకుంటే ఎక్కడైతే అదుపులోకి తీసుకున్నారో అక్కడ స్థానికపోలీసు స్టేషన్‌లో అతని అరెస్టుకు సంబంధించి సమాచారం అక్కడ పోలీసు జనరల్ డైరీలో నమోదు చేయించవల్సి ఉంటుంది. అరెస్టయిన వ్యక్తికి అతని రక్త సంబంధీకులకు అరెస్టు సమాచారం తప్పనిసరిగా తెలియజేయాలి. ఈ కేసులో దీనికి భిన్నంగా కడియం పోలీసులు వ్యవహరించడంతో పాటు కేసు రాజీ చేసుకోవాలని బాధిత యువకుడికి నగదు ఆశ చూపారనే ఆరోపణలు సైతం విన్పించాయి.

యానాం వార్తలు



ఎంఎల్ఎ పొన్నాడకు పుష్పగుచ్ఛమిస్తున్న రామ్మూర్తి, దినేష్

ఎంఎల్ఎ పొన్నాడకు పలువురి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - యానాం

ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ టిటిడి బోర్డు మెంబర్‌గా నియమితులవడంతో యానాం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. యానాం తెలగా అభ్యుదయ సంఘం అధ్యక్షుడు కాటంశెట్టి వెంకట రామమూర్తి శనివారం ఎంఎల్ఎను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ పొన్నాడ సతీష్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యానాం ప్రెసిడెంట్ అర్ధాని దినేష్‌ఉన్నారు.

నేడు ఎల్‌డిసి, స్టోర్ కీపర్ పరీక్ష

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి వ్యాప్తంగా 165 ఎల్‌డిసి, 55 స్టోర్ కీపర్ పోస్టుల భర్తీకి ఆదివారం 10 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యానాంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్ఎఒ మునిస్వామి తెలిపారు. పుదుచ్చేరివ్యాప్తంగా దాదాపు 50 వేల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేయగా యానాంలో సుమారు 3500 మంది దరఖాస్తు చేశారన్నారు. అభ్యర్థులు పరీక్షకు సకాలంలో హాజరు కావాలని ఆర్ఎఒ సూచించారు.

28న కొబ్బరి చెక్కల కోసం వేలం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ అమ్మవారి ఆలయంలో కొబ్బరి చెక్కలు తీసుకునేందుకు ఈనెల 28న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు ఆలయ ఎసి సిహెచ్.రామ్మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ చల్లా ఉదయబాబు పర్యవేక్షణలో ఆలయ కాలక్షేప మండపంలో ఈ వేలం పాటలు నిర్వహిస్తామని చెప్పారు. రెండేళ్లకు సంబంధించి కొబ్బరి చెక్కలు తీసుకునే హక్కుకు సంబంధించి ఈ వేలంపాట నిర్వహిస్తున్నారన్నారు.

చలో గాజువాకను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 27న గాజువాకలో చేనేత సదస్సును విజయవంతం చేయాలని గాంధీ చేనేత సొసైటీ అధ్యక్షులు తూతిక సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక అంకయ్యపేటలోని గాంధీ చేనేత సహకార సంఘం వద్ద జరిగిన సమావేశంలో చలో గాజువాక పోస్టర్‌ను విష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. చేనేత కార్మికులకు చేతినిండా పని లేక, కుటుంబాలు గడవక ఇతర పనుల్లోకి వెళుతున్నారన్నారు. చేనేత సొసైటీలు సైతం అంతంత మాత్రంగా నడుస్తున్నాయన్నారు. చేనేత రంగంపై ఆధారపడ్డ అన్ని విభాగాల కార్మికులు పనులు లేక పస్తులతో అవస్థలు పడుతున్నారన్నారు. ఈ తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగం పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గాజువాకలో జరిగే ఈ చేనేత సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ కట్టా రాజబాబు, విశ్వనాథం పరదేశి, జల్దాని సుబ్రహ్మణ్యం, చల్లా రామకృష్ణ పాల్గొన్నారు.

చలో గాజువాక పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు



ఉప్పాడలో వెనక్కి వెళ్లిన అలలు

500 మీటర్లు వెనక్కి వెళ్లిన సముద్రం

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

నిత్యం ఎగసిపడే అలలతో ఉండే ఉప్పాడ సముద్ర తీరం శనివారం ఒక్కసారిగా 500 మీటర్లు వెనక్కి వెళ్లిపోయింది. శనివారం ఉదయం ఉప్పాడ, కాకినాడ తీర ప్రాంతం సముద్రపు అలలు రక్షణగా వేసిన రాళ్ళను తాకుతూ కెరటాలు బీచ్ రోడ్డు పైకి వచ్చాయి. ఒక్కసారిగా సముద్రం వెనక్కి వెళ్ళింది. సముద్రమంతా ఎటువంటి అలల అలజడి లేకుండా ప్రశాంత వాతావరణంలో ఉంది. శనివారం అర్ధరాత్రి నుంచి వాతావరణంలో మార్పులు ఏర్పడ్డాయి. దీంతో పలుచోట్ల వర్షం కురిసింది. పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చల్లటి వాతావరణం ఏర్పడి, వర్షం కురుస్తున్నప్పటికీ సముద్రంలో ఎటువంటి అలజడి చేయకుండా, సముద్రం వెనక్కి వెళ్లడంతో పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం

O.S.No. 398/2019

Between:

M/s. Syndicate Bank, Innespeta Main Branch, Rep. by its Chief Manager, Rajamahendravaram ***...Plaintiff***

AND

D-1: Akula Sivaram, S/o. Adinarayana, Hindu, aged 36 Years, Business, R/o. D.No. 89-25-32, Opp. Bakrishna Ceramic Factory, Morampudi Center, Rajahmundry.

D-2: P.Mohana Gowri Shankar, S/o. Nageswara Rao, Hindu, aged 43 Years, Business, D.No. 85-1-8, V.L.Puram, Rajahmundry, E.G.Dist. ***...Defendants***

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున **ది.28-08-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావా మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.ఎస్.ఎస్.మురళీమోహన్
జి.వి.రామలక్ష్మి
అడ్వకేట్స్, రామండ్రి.

రాజమండ్రి,
10-8-2023.

పిహెచ్‌సికి వెళ్లే మార్గం సుగమం

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

వేట్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు వెళ్ళేందుకు మార్గం సుగమం అయ్యింది. రహదారి ఇలా- పిహెచ్‌సికి వెళ్ళేది ఎలా అని ప్రజాశక్తి పత్రికలో వచ్చిన వార్త కథనంపై అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించారు. సామర్లకోట ఎంపిపి బొబ్బరాడ ఆదేశాల మేరకు బడ్జెట్, నిధుల కేటాయింపు లేకపోయినా ఆర్‌డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో సుమారు రూ.50 వేల వ్యయంతో తవ్విన కల్వర్టు స్థానే దానిని పూడ్చుతూ నిర్మాణం పనులు సోమవారం పూర్తి చేశారు. పనులు పూర్తి చేశామని రెండు రోజులు కల్వర్టు బాగా ఆరాక వినియోగంలోవి తెస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ జి పద్మరూప తెలిపారు.

రోడ్డులో పూర్తయిన కల్వర్టు నిర్మాణ పనులు

మణిపూర్ బాధితులకు పరుపుల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మణిపూర్ అల్లర్ల వల్ల సర్వం కోల్పోయిన 262 బాధిత కుటుంబాలకు రూ.4 లక్షల విలువైన పరుపులను అందజేసినట్లు కాకినాడ జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు దొమ్మేటి సామ్యూల్ సాగర్ తెలిపారు. శనివారం పెద్దాపురంలో ఆయన మాట్లాడుతూ ఈ సామగ్రిని సంస్థ రీజనల్ చైర్మన్ డాక్టర్ లంక పురుషోత్తమ దాసు, పిఠాపురం సంస్థ చైర్మన్ సికె.సింగ్, తుని సంస్థ చైర్మన్ ఎ.ఆనందకుమార్ తదితరుల ఆధ్వర్యంలో మణిపూర్‌లో పర్యటించి బాధితులకు అందజేశామన్నారు. బాధితులకు తమకు తోచిన రీతిలో సహాయ సహకారాలు అందించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

బాధితులకు పరుపులు అందజేస్తున్న ప్రతినిధులు

పల్లంరాజు నియామకం పట్ల పలువురి హర్షం

ప్రజాశక్తి -కొత్తపేట

భారత మాజీ రక్షణ శాఖామంత్రి ఎం ఎం పల్లంరాజు ను కాంగ్రెస్ అధిష్టానం ఇటీవల భారత జాతీయ కాంగ్రెస్ అత్యున్నత నిర్ణయా ధికార కమిటీ సిడబ్ల్యుసి లో ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించడం పట్ల ఎ పి సి సి డెలిగేట్ , కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముషిణి రామకష్ణారావు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాకినాడ కాంగ్రెస్ కార్యాలయంలో ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సమక్షంలో జరిగిన అభినందన సభలో పల్లంరాజుని ముషిణి రామకృష్ణ ఘనంగా సత్కరించారు

దస్తావేజు పోయినది

నా యింటికి సంబంధించిన ది.07-05-1994వ తేదీ గల ద.నెం.1140/1994రు గల ఒరిజినల్ దస్తావేజును జిరాక్సు కాపీ తీయించు నిమిత్తం నేను ది.17-03-2023 సం॥రం తేదీన పిఠాపురం మా ఇంటి దగ్గర నుండి మున్సిపల్ ఏరియాలో గల జిరాక్సు షాపుకు నా భర్త గారి బండిపై వెళ్ళుతుండగా సదరు దస్తావేజు పెట్టిన కవరు దారిలో ఎక్కడో జారిపడిపోయినది. చుట్టుప్రక్కల ఎంత వెతికిననూ కనిపించలేదు. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామా అందజేయగలరు.

గండేపల్లి దుర్గ
భర్త: విజయదుర్గ, డో.నెం.5-2-25/ఎ,
సీతయ్యగారి తోట, పిఠాపరం.
సెల్: 94933 44447

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 6/2023, I.A.No. 7/2023
I.P.No. 2/2021

బిట్వీన్:

దేవులపల్లి గంగాధర్ ***...పిటీషనరు***

అండ్

1) దూలం అప్పారావు అండ్ అదర్స్
12) వనపర్తి విజయ, భర్త: రాజబాబు, 50 సం॥లు, ఎ.కొత్తపల్లి, తొండంగి మండలం, తుని జె.సి.జె.
13) వనపర్తి రాంబాబు, తండ్రి: రాజబాబు, 25 సం॥లు, ఎ.కొత్తపల్లి, తొండంగి మండలం, తుని జె.సి.జె.
14) వనపర్తి బేబి, తండ్రి: రాజబాబు, 25 సం॥లు, ఎ.కొత్తపల్లి, తొండంగి మండలం, తుని జె.సి.జె.

...రెస్పాండెంట్లు

పై నెంబరు పిటీషనులో వాది మిమ్మల్ని ఆర్-12 టు ఆర్-14 వనపర్తి రాజబాబు వారసులుగా చేర్చమని కోరి ఉన్నారు. మీరు పై పిటీషనులో నోటీసు అందుకోనందున శ్రీ కోర్టు వారు పేపరు ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. కావున మీ అభ్యంతరములు ది.29-08-2023వ తేదీ ఉదయం గం॥10:30 పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేని ఎడల మీకు వ్యతిరేకముగా తీర్పు చెప్పబడును.

బత్తిన లక్ష్మణ దొర
అడ్వకేట్, పిఠాపురం.
సెల్: 98481 84474

ప్రయోగాత్మకంగా నిరూపించగలిగేదే సైన్స్

ప్రజాశక్తి -కరప

భారతదేశం సైన్స్ అండ్ టెక్నాలజీ సహకారంతో చంద్రునిపైన మన జెండా ఎగురవేయగలిగామని విద్యార్థులకు ఉపాధ్యాయులు ఐ.ప్రసాదరావు తెలిపారు. శనివారం గురజానపల్లి హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఏరో స్పేస్, ఏరోనాటికల్ ఇంజినీరింగ్, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ వంటి ఎన్నో నూతన కోర్సులు అందుబాటులోకి వచ్చాయన్నారు.

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE: KAKINADA

O.S.No. 1115/2022

Between:-

Sangadi Varahavataram ...Plaintiff

and

Pemmadi Devika, W/o Adinarayana, DNo.51-13-127 Satyadevi Nagar, Jagannaickpur, Kakinada ...Defendant

In the above matter the Defendant evading to receive suit summons from the Hon'ble Court. The above matter is posted to **25-09-2023** for the appearance of the Defendant before the Hon'ble Court at **10-30** A.M. on that day and present in-person or through his Advocate and file her objections if any. If she fails to appear before the Hon'ble Court, the matter will be decided in her absence.

// By Order //

G.V.R.Sarma, Advocate
D.No.8-14-22, G-7,
Rajaratna Residency, Gandhinagar,
Kakinada Kakinada-533004
Date: 26-08-2023 Cell: 94401 18123

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

తూర్పు గోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, ప్రకాశరావు పాలెం, గ్రామానికి చెందిన కూన పాము నాని బాబు, తండ్రి: వీర్రాజు (లేటు)కు నల్లజర్ల గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 378/1bలో 65 సెంట్లు భూమికి సంబంధించిన నెం.1891/2020 గల ఒరిజినల్ దస్తావేజులు 10-08-2023వ తేదీన ప్రకాశరావు పాలెం గ్రామం నుండి నల్లజర్ల బస్సులో వస్తూ ఉండగా దస్తావేజులు కలిగిన బ్యాగు పోయింది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

కూన పాము నాని బాబు
డోర్ నెంబర్: 1-102, వై జ్ కాలేజీ దగ్గర,
ఎస్సీ కాలనీ-ప్రకాశ రావు పాలెం,
నల్లజర్ల మండలం.
ఫోన్ నెంబర్: 70934 92027

రాజ్యాంగం ద్వారానే బడుగు వర్గాలకు రక్షణ

ప్రజాశక్తి -కరప

బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం ద్వారా మాత్రమే రక్షణ కలుగుతుందని రంగరాయ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ డి.వీరయ్య అన్నారు. శనివారం కరప చిరంజీవి కల్యాణ మండపంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి రైట్స్ జస్టిస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు చాట్రా శ్రీనివాసరావు, కార్యదర్శి వింత సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత బహుజన మహాగర్జనలో ప్రముఖ వైద్యులు డాక్టర్ బోండా సూర్యారావు మాట్లాడారు. సామాజిక స్పృహతో ఎన్నికల్లో విజ్ఞతతో ఓటు వినియోగించుకోవాలన్నారు. డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు దళిత బహుజనలు ఒక తాటిపైకొస్తేనే రాజ్యాధికారం సాధించగలరని డాక్టర్ చప్పడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సవిలే రాజేష్, రొక్కాల నూకరాజు, జల్లా శివకుమార్, దాలిపర్తి శ్రీనివాస్, గ్రామాల వివిధ వర్గాలను చెందిన మహిళలు అంబేద్కర్ యువజన సేవా సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గిఫ్ట్ డీడ్ పోయినది

చాగల్లు మండలం, గౌరీపల్లి గ్రామ కాపురస్తుడు ఉండవల్లి వెంకట సత్య నరసింహా మూర్తి కుమారుడు ఉండవల్లి శ్రీహర్షిత్ తెలియజేసు కొనునది నాకు సంభందించి 2262/2006 నంబరతో కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన గిఫ్ట్ డిడ్ తీసుకోని లీగల్ ఒపీనియన్ కొరకు ది.25-8-2023 కొవ్వూరులో గల ప్లిడర్ గారి వద్దకు వచ్చినాను. ప్లిడర్ గారు సదరు గిఫ్ట్ డిడ్ పరిశీలించి గిఫ్ట్ డిడ్‌కు జిరాక్స్ అడగడంతో ఒరిజినల్ గిఫ్ట్ డిడ్ తీసుకోని జిరాక్స్ నిమిత్తం కొవ్వూరు బజార్లోగల జిరాక్స్ సెంటర్‌కు బైక్ పై వెళ్లుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఈ డాక్యుమెంట్ దొరికిన వారు క్రింద తెలిపిన అడ్రస్‌కు సమాచారం ఇప్పించండి.

ఉండవల్లి శ్రీహర్షిత్
తండ్రి: వెంకటసత్య నరసింహ మూర్తి,
డో.నెం.9/18, రామాలయం వద్ద,
గౌరీపల్లి, చాగల్లు మండలం, తూ॥గో॥జిల్లా.
సెల్: 95053 85557

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: పిఠాపురం

E.P.No. 48/2018, O.S.No. 202/2012

బిట్వీన్:

కుందేటి వరప్రసాద్ ***...వాది /డి. హెచ్. ఆర్***

మరియు

బంగారు లక్ష్మి & అదర్స్ ***...ప్రతివాదులు/ జె.డి.ఆర్స్***

3వ జె.డి.ఆర్ /3వ ప్రతివాది:

3) బంగారు శ్రావణ్ కుమార్, తండ్రి: లేటు నాగేశ్వరరావు, వయస్సు 19 సం॥లు, సాయి కాన్వెంట్ స్కూల్, మెయిన్‌రోడ్డు, కోటనందూరు మండలం, తుని జె.సి.జె.లిమిట్స్

పై నెంబరు పిటీషను నందు మీరు 3వ జె.డి.ఆర్. అయిన మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ అవి తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున, మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.05-09-2023వ తేదీ పేపరు ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ది.05-09-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు పిటీషను మీ పరోక్షమందు తీర్మానించబడున.

వాయిదా తేది : 05-09-2023

వి.వి.నగేష్
అడ్వకేట్, పిఠాపురం.
సెల్: 94403 18115

ఎస్‌ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక

పిఠాపురం : ఎస్ఎఫ్ఐ మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా బి.వెంకటేష్, కె.సిద్దు, ఉపాధ్యక్షునిగా ప్రకాష్, లోవరాజు, శ్రీకాంత్, ప్రసన్న, సహాయ కార్యదర్శులుగా శ్రీరామ్, చిన్ని, గణేష్, సభ్యులుగా భవాని, రాముడు, నారాయణ, యమిలి, రేష్మి, రమ్య, సాయి ఎన్నికయ్యారు.

హాస్టల్ విద్యార్థులకు కిట్లు పంపిణీ

ఐ.పోలవరం : జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా ఆదేశాల మేరకు మండలంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గహంలో చదువు తున్న సుమారు 60 మంది విద్యార్థులకు రెడ్ క్రాస్ సొసైటీ సమకూర్చిన హైజినిక్ కిట్లను శనివారం అందజేశారు. కె.సత్యనారాయణ, వెంకటపతిరాజు పాల్గొన్నారు.

మహాజన సభ నోటీసు

కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ మహాజన సభ ది.27-09-2023 బుధవారం మధ్యాహ్నం 3:00 గంటలకు అంబాజీపేట మన కార్యాలయం డో.నెం. 1-144/1 (ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనం పైన) నందు నిర్వహించుటకు నిర్ణయం జరిగినది. కావున మన కంపెనీ డైరెక్టర్లు, షేర్ హోల్డర్స్ మహాజన సభకు విచ్చేయవలసినదిగా కోరి ప్రార్థించుచున్నాము.

అంబాజీపేట,
26-08-2023

చైర్మన్
గణపతి వీర రాఘవులు
కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, అంబాజీపేట,
డో.నెం.1-144/1, అంబాజీపేట, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.